# తుఫాను నీటి పైప్ లైన్ పనులు



## - కుమ్మరి బస్తీలో ప్రారంభం

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చొరవతో, మేడ్చల్ జిల్లా కుషాయిగూడ కుమ్మరి బస్తీ వార్డు కార్యాలయం వద్ద 12.50 లక్షల రూపాయల వ్యయంతో తుఫాను నీటి పైప్ లైన్ నిర్మాణ పనులు సోమవారం (అక్టోబర్ 6) ప్రారంభమయ్యాయి. మూడు నెలల క్రితం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వార్డు కార్యాలయం, కుమ్మరిబస్తీని సందర్శించినప్పుడు, వరద నీటి కాలువ నిర్మాణం మధ్యలో ఆగిపోవడం వల్ల స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనకు విన్నవించుకున్నారు. వారి వినతి మేరకు ఈ పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, స్థానిక కుటుంబాలు, కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అయిలాపూర్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



## - 23 ఏళ్ల తర్వాత ఆత్మీయ కలయిక

**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం కోరుట్ల**
కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2001-02 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ముదిరాజ్ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది. 23 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉపాధ్యాయులు సుధాకర్, భూమాచారి, ప్రేమనందం, లక్ష్మి నర్సయ్యలను శాలువాలతో సత్కరించారు. అనంతరం ఒకరికొకరు గత స్మృతులను గుర్తు చేసుకుంటూ, ఆటపాటలతో సంతోషంగా కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు.

# మక్క కొనుగోలు కేంద్రాలు వెంటనే తెరవాలి

## - కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం కోరుట్ల**
మెట్ పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ, రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మక్క కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని, ప్రభుత్వమే మద్దతు ధరకు అదనంగా బోనస్ ఇచ్చి క్వింటాకు 2800 రూపాయలు చెల్లించాలని, మొక్కజొన్న రైతు డిక్లరేషన్‌లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన అన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

## - అల్లూరి మహేందర్ రెడ్డి



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి**
ప్రభుత్వం మక్క కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని రాష్ట మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ కోరుట్ల ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు దృష్టి కి తీసుకువెళ్లిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు త్తీవ్రంగా నష్టపోతున్నారని,రైతులు కష్టపడి పండించినటువంటి మొక్కజొన్న పంటను ప్రైవేట్ వ్యాపారులు క్వింటాలుకు 1800 లకు కూడా కొనడం లేదు అని,వర్షాలు పడుతున్నందున చేతికొచ్చిన మొక్కజొన్న పంటను రైతులు నిలువ చేసుకునే పరిస్థితి లేక తడిచిపోయే అవకాశం ఉండటంతో రైతులు పంటను దిక్కులేక దళారులకు అమ్మే పరిస్థితి వచ్చిందని,దీన్ని ఆసరాగా చేసుకొని ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరకు రైతుల దగ్గర మొక్కజొన్న పంటను కొనుగోలు చేస్తున్నారని,వారి దృష్టి కి తీసుకుపోగా వారు స్పందించి త్వరలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి తెలిపారు

# కోరట్ల బజార్ సబ్ పోస్ట్ ఆఫీస్ మూసివేత నిలిపివేయాలి

**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం ప్రతినిధి**
కోరట్ల బజార్ సబ్ పోస్టాఫీసు సుమారు 50 సంవత్సరాల క్రితం స్థాపించబడింది మరియు అప్పటి నుండి ఇది కోరట్ల పట్టణ ప్రజలకు ఉపయోగకరంగా ఉంది.గత కొన్ని సంవత్సరాలుగా పట్టణ జనాభా దాదాపు 5 రెట్లు పెరిగింది మరియు పోస్టాఫీసు లావాదేవీల పరిమాణం కూడా బాగా పెరిగింది.
కోరట్ల బజార్ పోస్టాఫీసు కార్గిల్ చౌక్ దాటి ఉన్న ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలకు రిజిస్టర్డ్ పోస్ట్, పార్శిల్స్, KVP, NSC, RD మరియు ఇతర పొదుపు పథకాలు వంటి అన్ని సేవలను అందిస్తోంది, ఎందుకంటే ఇది కోరట్ల ఆఫీస్ పోలిస్తే సమీపంలో ఉంది.
అటువంటి కార్యాలయాన్ని మూసివేయడం వల్ల ప్రజల సౌలభ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది.
ప్రజల అసౌకర్యాన్ని పరిగణనలోకి తీసుకుని, కోరట్ల




బజార్ సబ్ పోస్టాఫీసును మూసివేసే ప్రతిపాదనను ఉపసంహరించుకోండి.

నిలిపివేత సూచన తెలియగానే కోరుట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు ఈ నిలిపివేత ఆలోచనను విరమించుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.
బిజెపి మాజీ కౌన్సిలర్ పెండెం గణేష్ తో పాటు బిజెపి సీనియర్ నాయకుడు గజెల్లి రాజేంద్ర ప్రసాద్ తో పాటు పలువురు కార్యకర్తలు ఈ ఆలోచనను రద్దుచేసుకోవాలని కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ మంత్రి శ్రీ జ్యోతిరాధిత్య సింధియా గారికి విజ్ఞాపన పత్రం పంపించారు.
ఈ విషయం తెలుసుకున్న ఎంపీజే పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ నసీర్,ఉపాధ్యక్షులు అబ్దుల్ బారి, మరియు అడ్వకేట్ ఫసియోద్దీన్. నజీబ్ తదితరులు పోస్ట్ మాస్టర్ శ్రీ గంగాధర్ ను కలిసి ప్రభుత్వ ఆలోచన విరమింపజేయాలని వినతి పత్రం అందజేశారు.

# కాంగ్రెస్ ప్రజలకిచ్చిన హామీల బాకీ చెల్లిస్తేనే గ్రామాల్లోకి రానివ్వండి

- ఇచ్చిన హామీల 22 నెలల బాకీలను చెల్లిస్తేనే ఓట్లు అడగండి అంటూ నిలదీయండి
- బీఆర్ఎస్ మొగుళ్ళపల్లి మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు
- రంగాపురం గ్రామంలో కాంగ్రెస్ బాకీ కార్డు ఇంటింటికి పంచుతున్న బీఆర్ఎస్ శ్రేణులు



**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, అక్టోబర్ 6**
సార్వత్రిక ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీల బాకీలు చెల్లిస్తేనే కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లోకి రానివ్వాలని బీఆర్ఎస్ పార్టీ మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డును ఇంటింటికీ తిరిగి ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బల్గూరి తిరుపతిరావు కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజలకు వివరించారు. ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన 22 నెలల హామీల బాకీలను చెల్లిస్తేనే ఓట్లు అడగండి అంటూ నిలదీయాలని పిలుపునిచ్చారు. మహిళలకు రూ. 2500 చొప్పున 22 నెలల బాకీలను అలాగే వృద్ధాప్య పింఛన్, వికలాంగుల, వితంతువుల పింఛన్ లను ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెంచి 22 నెలల బాకీలను ఇవ్వాలన్నారు. రైతు రుణమాఫీ రెండు లక్షలు చేయాలని, రైతు భరోసా రూ.15000 ఇస్తేనే గ్రామాల్లోకి కాంగ్రెస్ నాయకులను రానివ్వాలని కోరారు. విద్యార్థులకు స్కాలర్షిప్ లు, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. చదువుకునే విద్యార్థినీలకు స్కూటీలు ఇవ్వాలన్నారు. సన్నబడ్లకు రూ.500 బోనస్ అందుతలేదన్నారు. గ్యాస్ సిలిండర్ ను రూ.500లకే ఇస్తామని ఎగనామం పెట్టారన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ భారతం రామాయణమంతా ఉంటుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను మీకెందుకు ఓటేయాలని నిలదీసి.. ప్రశ్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కత్తి రాజు గౌడ్, రంగాపురం మాజీ సర్పంచ్ సూరినేని రవీందర్ రావు, బీఆర్ఎస్ నాయకులు ఇంజపెల్లి రాజయ్య, చిలువేరి సుమన్, రత్న విష్ణు, నరేష్, రాజేందర్, కళాధర్, లోకులబోయిన స్వామి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రాధ భాయ్ భౌతికకాయానికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

- మైనారిటీ నాయకులు మహమ్మద్ అంజత్ పాష ని పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**కరపత్రం ప్రతినిధి/చీఫ్ బ్యూరో, అక్టోబర్ 6**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధిలోని ఆరేపల్లె గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ కమలాపురం రాధ భాయ్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సోమవారం వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన వరంగల్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ అంజత్ పాష అనారోగ్యానికి గురై ఇంట్లో విశ్రాంతి పొందుతున్న సందర్భంగా వారి నివాసానికి వెళ్లి అతన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుద్దే పెద్దన్న, కార్పొరేటర్ జన్ను శీభరాణి - అనిల్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు జన్ను సుధాకర్, జన్ను అరుణకర్, బిజిలి సంపత్, పొన్నాల రఘు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొక్కరకొండ అఖిల్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కందగట్ల వివేకానంద, గోపాల్, భవానీ, తో పాటు తదితరులు ఉన్నారు.



# తోట సుధాకర్ కు సీపీఐ రాష్ట్ర, జిల్లా నాయకుల పరామర్శ

**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, అక్టోబర్ 6**
ఇటీవల టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్ మాతృమూర్తి వెంకటమ్మ మృతి చెందగా సోమవారం ఆయన స్వగ్రామం అయిన హనుమకొండ జిల్లా నడికుడ మండలం చౌట్ పర్తి గ్రామంలో సీపీఐ రాష్ట్ర, జిల్లా నాయకులు సుధాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సుధాకర్ మాతృమూర్తి తోట వెంకటమ్మ మృతి బాధాకరమని అన్నారు. వారి కుమారులు, కుటుంబ సభ్యులకు సీపీఐ తరుపున ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేస్తున్నామని అన్నారు. తోట సుధాకర్ ను, వారి సోదరులను పరామర్శించిన వారిలో సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా, రాష్ట్ర సమితి సభ్యులు సిరబోయిన కరుణాకర్,వరంగల్ జిల్లా నాయకులు దండు లక్ష్మణ్, బుస్సా రవీందర్, గుండె బద్రి, స్థానికులు బోయిని పాపి రెడ్డి, వేల్పుల రమేష్ తదితరులు ఉన్నారు.

# "కొత్త ఇండియన్ బ్యాంకు శాఖ ప్రారంభం"







**కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్**
మెదక్ జిల్లానర్సాపూర్ లోని బి వి ఆర్ ఐ టి కళాశాల నందు ఏర్పాటు చేసిన ఇండియన్ బ్యాంక్ నూతన కార్యాలయమును ఫీల్డ్ జనరల్ మేనేజర్ ప్రనీష్ కుమార్ మరియు విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ శ్రీ కె వి విష్ణు రాజు గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ..ఖాతాదారులు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఏటీఎం సేవలు కూడా ప్రారంభం అయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో జోనల్ మేనేజర్ పి ఎస్ ఎస్ సుధాకర్ రావు , బ్యాంకు మేనేజర్ వై వినయ్ స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.
జోనల్ మేనేజర్ సుధాకర్ రావు గారు మాట్లాడుతూ నర్సాపూర్ టౌన్ రూరల్ ఏరియా ప్రజలు అందరు అగ్రి లోన్ గోల్డ్ లోన్ హోమ్ లోన్ అన్నీ బ్యాంక్ సేవలు పొందవచ్చని ఈ బ్యాంక్ కేవలం ఇంజనీరింగ్ కలశాలకు మాత్రమే కాదు ప్రజలు అందరు అన్నీ బ్యాంక్ లోన్లు పొందవచ్చని తేలిపారు. ప్రజలు అందరు ఇండియన్ బ్యాంకు సేవలు పొందాలని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో శ్రీ విష్ణు విద్యాసంస్థల వైస్ చైర్మన్ శ్రీ రవిచంద్రన్ రాజగోపాల్, ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబే, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్,రాజశేఖర్ ఫైనాన్స్ జనరల్ మేనేజర్ , కృష్ణమోహన్, కాంతారావు కళాశాల వివిధ విభాగ అధిపతులు, (HODs), డీన్స్, ఫాకల్టీ పాల్గొన్నారు.కళాశాల మేనేజర్ శ్రీ బాపిరాజు గారు, TLN .సురేష్, AOల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

కరపత్రం తెలుగు దిన పత్రిక

మంగళవారం అక్టోబరు 07 2025

# న్యాయమూర్తుల అభిప్రాయాల వల్ల

# న్యాయ వ్యవస్థ బలికాకూడదు

▪ సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి వైఖరి పై లాయర్ తిరుగుబాటు

**శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్**

నిన్న, 6 అక్టోబర్ 2025 రోజున సుప్రీం కోర్టులో ఒక అసాధారణ ఘటన సంభవించింది. చీఫ్ జస్టిస్ కోర్టు రూములో ఒక న్యాయవాది రాకేష్ కిషోర్ కుమార్ చీఫ్ జస్టిస్ శ్రీ బి ఆర్ గవాయ్ పైకి తన కాలి బూటు తీసి విసిరాడు.
అది గమనించిన తోటి న్యాయవాదులు కోర్టులో రక్షణ సిబ్బంది ఆ న్యాయవాదిని నిలువరించి సిబ్బందితో కలిసి కోర్టు హాల్ నుంచి బయటకు తీసుకెళ్లారు.
ఆ న్యాయవాదిని తీసుకెళ్ళుతున్న సమయంలో బూటు విసిరిన న్యాయవాది ౣ "సనాతన్ కే అపమాన్ నహీ సహేగా హిందుస్తాన్" ౣ అంటూ ఆ న్యాయవాది నినదించాడు.
ఆ లాయర్ ని అరెస్టు చేసి తీసుకు వెళుతున్న సమయంలో కోర్టులో ఆసీనుడైన చీఫ్ జస్టిస్ లాయర్లను ఉద్దేశించి మీ వాదనలు కొనసాగించండి, మీరు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని నేను కూడా ఎలాంటి ఆందోళనకు గురి కాలనీ గాంబీర్యతను ప్రదర్శించారు.

ఈ సంఘటన దేశాన్ని ఆశ్చర్యానికి గురిచేసింది.

న్యాయవాది బూటు విసిరిన సంఘటనకు కారణమైన కేసు గురించి దేశంలో చర్చ మొదలైంది. న్యాయవాది చేసిన తిరుగుబాటు సంగతి గురించి లోతుగా అధ్యయనం స్టార్ట్ అయింది.

▪ **ఇది ఏ జనరేషన్ తిరుగుబాటు?**
శ్రీలంక, బాంగ్లాదేశ్,నేపాల్ తిరుబాట్లను Gen Z తిరుగుబాట్లని అంటున్నారు.
1997 నుండి 2022 మధ్య పుట్టినవారిని Gen Z తరం అని పిలుస్తున్నారు.

▪ **నిన్న సుప్రీం కోర్ట్ లో తిరుగుబాటు చేసిన న్యాయవాది వయస్సు 71 సం.లు. అతనిది ఏ జనరేషన్?.**
**అతడు 1946- 1964 మధ్య పుట్టినవాడు గనుక ఆ తరాన్ని Gen B అంటారు. Black Baby Boomers జనరేషన్ అని పిలుస్తారు**

బ్లాక్ బేబీ బూమర్స్ అంటే ఒకే వయస్సు గల ఆఫ్రికా అమెరికన్ సమూహం.
పౌర హక్కుల కొరకు, సామాజిక ఆర్థిక హక్కుల కొరకు తపించిన తరం అని అర్థం.
ఈ న్యాయవాది కూడా సామాజిక ఆర్థిక పౌర హక్కుల ఉద్యమ కాలానికి చెందిన జెన్ బి ప్రభావిత తరం వాడు.

▪ **అవినీతిపై,కుటుంబ పాలనపై నేపాల్ లో తిరుగుబాటు చేసింది జెన్ Z తరం.**
**నిన్న సుప్రీం కోర్ట్ లో తిరుగుబాటు చేసిన న్యాయవాది Gen B తరం**

న్యాయ వ్యవస్థ, చట్టం,రాజ్యాంగం పేరుతో న్యాయమూర్తులు ఇస్తున్న చాలా తీర్పులు వివాదాస్పదమవుతున్నాయి.
భారతదేశంలో పాత కొత్త తరాలు ఇప్పుడు న్యాయవ్యవస్థపై బహిరంగంగా తమ అభిప్రాయాలు వెలువరిస్తున్నారు..
దీన్ని కోర్ట్ ధిక్కరణ, చట్ట ధిక్కరణ అని ఎవ్వరూ కప్పిపుచ్చలేరు, వీరి అభిప్రాయాలను తృణీకరించలేరు. ఇక బ్రహ్మ పదార్థం లాగా మారిన న్యాయ తీర్పులు ఎవ్వరికీ అర్థం కాకుండా ఉన్నాయి.



▪ Notified Common sense is Law • **అనే ప్రాథమిక అవగాహన కూడా లేకుండా న్యాయస్థానాలు వెలువరించే తీర్పులు దేశంలో అయోమయాన్ని సృష్టిస్తున్నాయి.**

పది మంది సరైనదని భావించే అభిప్రాయాలే కోర్ట్ తీర్పులుగా రావాలి. పదిమందిలో పరమేశ్వరుడు ఉన్నాడు అని ఒక నానుడి అందరూ వినే ఉంటారు. పదిమంది లేదా మెజారిటీ ప్రజల మనోభావాలను చట్టం రాజ్యాంగం పేరుతో న్యాయస్థానాలు అణగదొక్కగలవా? అణగదొక్కవచ్చా?
ఈ అణచివేతలోంచి తిరుగుబాటు ఉద్భవిస్తుంది. సుప్రీంకోర్టులో బూటు విసిరిన సంఘటన నేపథ్యం ఇప్పుడు తప్పకుండా చర్చించుకోవలసిన విషయం.

▪ **సుప్రీం కోర్ట్ లో జరిగిన ఘటన నేపథ్యం ఏమిటి**
▪ **లాయర్ ఆగ్రహానికి కారణం ఏమిటి ?**

గతంలో సెప్టెంబర్ 16న ఖజురహో దేవాలయ సముదాయంలోని జావరీ ఆలయంలో భగవాన్ విష్ణు మూర్తి 7 అడుగుల విగ్రహం పునఃనిర్మాణం గురించిన ఒక పిటిషన్‌ను సిజేఐ గవాయ్ బెంచ్ కొట్టివేసింది. ఆ విగ్రహం పునరుద్ధరించడానికి ఆదేశాలు ఇవ్వాలంటూ దాఖలైన విజ్ఞప్తి అది.
ఇది ప్రజా ప్రయోజన వ్యాజ్యం కాదంటూదీనిని ప్రచార ఆసక్తి వ్యాజ్యం publicity interest litigation అంటూ కోర్టు కేసును అడ్మిషన్ స్టేజ్ లోనే తిరస్కరించింది.
"మీరే వెళ్లి ఆ దేవుడిని ఏదైనా చేయమని అడగండి. మీరు విష్ణువుకు బలమైన భక్తులయితే, మీరు విష్ణువును ప్రార్థించి, ఖండించబడిన మీ దేవుని విగ్రహాన్ని తనకు తానే బాగు చేసుకోమని మీ దేవుని ప్రార్థించండి. వెళ్లి కొంత ధ్యానం చేయండి" అని చీఫ్ జస్టిస్ అవమానకరంగా వ్యాఖ్యానించారు.
మీ దేవుని విగ్రహము తల తెగిపడితే వేరే దేవాలయానికి వెళ్లి మీ దేవుణ్ణి ప్రార్థించుకోండి అంటూ కించపరుస్తూ న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యల పట్ల పిటీషనర్ తీవ్ర వేదనకు గురయ్యాడు.
తను కేసు ఫైల్ చేయడానికి గల కారణాలను పిటిషనర్ స్పష్టంగా తన పిటిషన్ లో పేర్కొన్నాడు.
మొఘలాయిల దాడిలో ఈ విగ్రహాన్ని ధ్వంసం చేశారని, ఆ విగ్రహ పూర్వ రూపాన్ని పునరుద్ధరించి పూజ చేసుకునే విధంగా ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా ను ఆదేశించమంటూ చట్టబద్ధంగా కోరాడు.
ఆ కేసును కొట్టివేసిన దానికంటే భారత ప్రధాన న్యాయమూర్తి గవాయి చేసిన అవమానకర వ్యాఖ్యలు తనను బాధించాయని వాపోయాడు.




అదే కోర్టులో పిటిషనర్ న్యాయమూర్తి తీర్పు పట్ల తన నిరసనను వ్యక్తం చేశాడు. తీర్పులో న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యల పట్ల అతడు విపరీతమైన భావవేషానికి లోనయ్యాడు. న్యాయమూర్తి హిందువుల ధార్మిక విశ్వాసాలను కించపరిచిన వ్యాఖ్యల పట్ల తన బాధను వ్యక్తం చేశాడు.

▪ కేసును నుమతించడం,అనుమతించకపోవడం అనేది కోర్ట్ నిర్ణయాధికారం. కానీ చీఫ్ జస్టిస్ గవాయ్ హిందువుల విశ్వాసాలను కించ పరచడం సరికాదని దేశవ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా హిందువుల్లో ఆగ్రహావేశాలు పెల్లుబికాయి

▪ **న్యాయమూర్తికి తనకు గల విశేష అధికారాలను ఉపయోగించుకునే హక్కు ఉంది. కానీ పిటీషనర్ ను, అతని విశ్వాసాలను కించపరిచే హక్కు ఏ న్యాయమూర్తికీ లేదు**

ఒకవేళ ఎవరైనా ఒక పిటీషనర్ తప్పుడు కేసు ఫైల్ చేసినప్పుడు అతడికి ఫైన్ గాని, దండన గాని విధించే అధికారం కోర్టుకు ఉన్నది. కానీ పిటీషనర్ మనోభావాలను విశ్వాసాలను కించపరిచే అధికారం కోర్టుకు లేదు.

చీఫ్ జస్టిస్ గవాయ్ కోర్టులో హిందువుల విశ్వాసాలను కించపరిచిన వ్యాఖ్యల పట్ల సోషల్ మీడియాలో విపరీతమైన నిరసన వ్యక్తం అయింది.
ఈ విషయాన్ని గమనించిన గవాయ్ సెప్టెంబర్ 18 వ తేదీన తన వ్యాఖ్యల పట్ల వివరణ ఇచ్చాడు.

▪ నేను అన్ని మతాలను సమానంగా చూస్తానని నాకు ఏ మతం పట్ల వ్యతిరేకత లేదని తన ప్రకటన విడుదల చేశాడు

నేపాల్ విషయంలో కూడా నేను చేసిన వ్యాఖ్యలను సోషల్ మీడియాలో తప్పుగా చూపించారని చీఫ్ జస్టిస్ గవాయ్ అన్నారు.

ఈ తీర్పులో చీఫ్ జస్టిస్ తో పాటు కూర్చున్న జస్టిస్ కె.వినోద్ చంద్రన్ అతిగా స్పందించాడు. సోషల్ మీడియాను యాంటీ సోషల్ మీడియా అంటూ విపరీత వ్యాఖ్యలు చేశాడు.

▪ **సోషల్ మీడియా లో చెలరేగిన గవాయి వ్యతిరేకతను గమనించిన సుప్రీం కోర్ట్ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కూడా తన స్పందనను తెలియజేశారు**

సోషల్ మీడియాలో చెలరేగిన ప్రచారాన్ని న్యూటన్ థర్డ్ లా గా అభివర్ణించాడు.
ప్రతి చర్యకు వ్యతిరేక ప్రతి చర్య ఉంటుందని నర్మగర్భంగా వ్యాఖ్యానించాడు.
దానితోపాటు పదేళ్లుగా నాకు గవాయి గారితో పరిచయం ఉందని, వారు అన్ని మతాలను సమాదరిస్తారని అన్నాడు.
సోషల్ మీడియాలో చీఫ్ జస్టిస్ గవాయ్ కు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారం పట్ల ప్రముఖ న్యాయవాది కపిల్ సిబాల్ కూడా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు.
ప్రతి విషయంలో సోషల్ మీడియా స్పందన పట్ల న్యాయవాదుల దైనందిన వ్యవహారం పట్ల తీవ్ర ప్రభావాలు ఎదురవుతున్నాయని అన్నాడు.
ఇక ఖజురహో లోని ఈ విష్ణు దేవాలయము 1050 నుండి 1075 సంవత్సరాల మధ్య చందేల్ రాజులు నిర్మించారు. ఈ మందిరము చాలా ప్రసిద్ధి చెందినటువంటిది. భగవాన్ విష్ణుమూర్తి అవతారాలు అన్నింటిని అందులో అపురూపంగా చెక్కారు.
చీఫ్ జస్టిస్ గవాయ్ తీర్పు తర్వాత విశ్వహిందూ పరిషత్ అఖిలభారత అధ్యక్షుడు అలోక్ కుమార్ తన స్పందనను తెలియజేశాడు. విష్ణుమూర్తి మందిరము మాత్రమే కాదు న్యాయస్థానము కూడా మందిరం వంటిది. న్యాయస్థానం యొక్క గౌరవాన్ని పిటిషనర్లు న్యాయవాదులు న్యాయమూర్తులు కూడా పెంచాలని అన్నారు.
న్యాయస్థానాలు ప్రజల విశ్వాసాలను గౌరవించడం, కాపాడడం మాత్రమే కాదు ఆ విశ్వాసాలకు మరింత సొగసులు అద్దాలని అన్నారు.
న్యాయ స్థానాల పట్ల ప్రతి ఒక్కరు గౌరవంగా మెలగాలని అన్నారు. న్యాయస్థానం వెలుపల న్యాయస్థానం లోపల ప్రతి ఒక్కరు బాధ్యతగా మెలగాలని అంటూ ఈ బాధ్యత కేవలం పిటీషనర్లది న్యాయవాదులది మాత్రమే కాదు న్యాయమూర్తులది కూడా అని అన్నారు.

▪ **ఈ కేసు పట్ల చీఫ్ జస్టిస్ మౌఖిక వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీశాయని అలోక్ కుమార్ ఎక్స్ ట్విట్టర్ ద్వారా తన అభిప్రాయాన్ని స్పష్టంగా తెలియజేశారు**

చీఫ్ జస్టిస్ గవాయ్ ఈ మధ్య తన మారిషస్ పర్యటన లో భాగంగా బుల్డోజర్ ను ఉటంకిస్తూ మన దేశ వ్యవహారాల పట్ల వ్యాఖ్యలు చేయడం కూడా వివాదానికి దారితీసింది.
ఉత్తరప్రదేశ్ లో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం అక్రమ నిర్మాణాల పట్ల చాలా కఠినంగా చట్టబద్ధంగా వ్యవహరిస్తున్నది. అక్రమ ఆక్రమణలు తొలగించడానికి చట్టబద్ధమైన నోటీసులు జారీ చేసి మరీ బుల్డోజర్లతో నిర్మాణాలను తొలగిస్తున్నది. ఉత్తర ప్రదేశ్ లోని బరేలి నగరంలో ఉద్దేశపూర్వక మతకల్లోలాలు సృష్టించాలని ప్రయత్నించిన తౌకిర్ రజా అనే వ్యక్తి ఒక మాఫియా లాగా వ్యవహరిస్తూ అక్రమ నిర్మాణాలను ఆక్రమణలను చేశాడు. అతడు తన అనుచరుల కండ బలాన్ని చూపించి చేస్తున్న ఆగడాలను యోగి ప్రభుత్వం కఠినంగా నిరోధించింది.
మత ఉద్రిక్తతలను పెంచి ప్రభుత్వము తన వైపు చూడకుండా తన అక్రమాలపై ఎలాంటి చర్యలు తీసుకునే అవకాశం లేకుండా చేయడానికి హింసను రేపాడు.
కానీ గతంలోనే అతని కబ్జాలు అక్రమ నిర్మాణాల పట్ల మునిసిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. యూపీ ప్రభుత్వం ఈ బుల్డోజర్ చర్యలను చట్టబద్ధంగానే నిర్వహిస్తున్నది.

▪ **బరేలి లో మత ఉద్రిక్తతలు రేగిన తరువాత కావాలని యోగి ప్రభుత్వం బుల్డోజర్లతో మాఫియాలను అరికడుతున్న తీరును ప్రజల హర్షిస్తున్నారు**

ఈ బుల్డోజర్ లు శాసన నిర్వహణ న్యాయవ్యవస్థ కాదని మారిషస్ లో చీఫ్ జస్టిస్ గవాయ్ మాట్లాడడం భారతదేశంలో తీవ్ర చర్చకు దారితీసింది.
చీఫ్ జస్టిస్ గవాయ్ మారిషస్ లో ఇలా మాట్లాడడం అన్ని రాజకీయ పార్టీలలో విజ్ఞుల్లో గవాయ్ పట్ల ఒక అసంతృప్తి వ్యక్తం అయింది.

▪ **16 సెప్టెంబర్ రోజున భారత ప్రధాన న్యాయమూర్తి గవాయి నిండు కోర్టులో హిందూ విశ్వాసాలను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యల పట్ల 71 సంవత్సరాల వయస్సు గల న్యాయవాది రాకేష్ కిషోర్ కుమార్ పై న్యాయవ్యవస్థ నిషేధం విధించింది**

దేశంలో ఏ కోర్టులో కూడా అతడు ప్రాక్టీస్ చేయడానికి వీలులేదని ఆదేశం వెలువడింది.
న్యాయవాది రాకేష్ కిషోర్ కుమార్ పట్ల నమోదైన కేసు వివరాలు ఇంకా తెలియాల్సి ఉన్నది.

▪ **ఈ మొత్తం ప్రకరణ న్యాయ వ్యవస్థపై ఎన్నో మౌన అనుమానాలను రేపుతున్నది**
**రాజ్యాంగం పేరుతో అతీత అధికారాల రూపకల్పన రాజ్యాంగానికి హాని చేస్తుంది.**

భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి.ఆర్.గవాయ్ వరుసగా నిండు కోర్టులో, మరియు దేశం అవతల చేస్తున్న వ్యాఖ్యలు సమర్థనీయం కాదనే అభిప్రాయం వినిపిస్తున్నది.

▪ **చీఫ్ జస్టిస్ గవాయ్ ఎక్కువ ఉదారవాదిగా కనిపించడానికి ప్రయత్నిస్తున్నాడని విమర్శకులు అంటున్నారు**

మొన్న భారత ఉపరాష్ట్రపతిగా పోటీ చేసిన విశ్రాంత జస్టిస్ సుదర్శన్ రెడ్డి తన ప్రచారాల్లో భాగంగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అందరూ మళ్లీ మళ్లీ గుర్తు చేసుకుంటున్నారు.
జస్టిస్ సుదర్శన్ రెడ్డి తనను తాను ఉదార రాజ్యాంగ ప్రజాస్వామ్యవాదిగా పేర్కొన్నాడు.
భారత న్యాయవ్యవస్థలో దర్శనమిచ్చే న్యాయమూర్తుల మస్తిష్కాల్లో నిక్షిప్తమైన భావాలు ఇలా బయటపడుతూ ఉంటాయి.
వారి వ్యక్తిగత అభిప్రాయాలను రాజ్యాంగం మాటున అమలు చేయాలనుకుంటున్నారా? అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.
జస్టిస్ సుదర్శన్ రెడ్డి లాగే, చీఫ్ జస్టిస్ శ్రీ గవాయ్ కూడా మరింత ఉదారవాదిగా కనిపించడానికి కృషి చేస్తున్నాడేమోనని విజ్ఞుల అభిప్రాయం.
దేశంలో ఎవరికి ఏ రకమైన అభిప్రాయాలున్నా ఎవరికి అభ్యంతరం లేదు.
పవిత్రమైన భారత రాజ్యాంగానికి కళంకం తెచ్చే విధంగా ఎవ్వరు ప్రయత్నించకూడదు.
అది న్యాయమూర్తులైనా సరే, న్యాయ స్థానమైనా సరే.
మహనీయుడు శ్రీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కాగితాలకు మాత్రమే పరిమితం కాకూడదు.
కాగితం పై రాసిన రాజ్యాంగం యొక్క భౌతిక రూపం మన వ్యవస్థలు.
శాసన నిర్వహణ న్యాయ వ్యవస్థలు రాజ్యాంగానికి భౌతిక రూపాలు.
ఎవరిష్టం వచ్చినట్టుగా వారు వ్యాఖ్యానిస్తూ తాము చెప్పిందే రాజ్యాంగం అంటూ చేసే వితండవాదం ఈనాడు కాకున్నా రేపైనా బయటపడి తీరుతుంది.

**జై సంవిధాన్..జై భారత్**



## బీరప్ప గుడి పునః నిర్మాణానికి విరాళం

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
పీర్జాధిగూడ మున్సిపల్ పరిధిలోని గణేష్ నగర్, విష్ణుపురి కాలనీ, పార్వతి నగర్, న్యూ శ్రీరామ్ నగర్ కాలనీ కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప గుడి పునః నిర్మాణ పనులను GNK Construction (గొరిగే నర్సింహ కురుమ) మరియు చిందం భాస్కర్ కురుమ పరిశీలించారు. ఈ సందర్భంగా గుడి నిర్మాణానికి లక్ష రూపాయల విరాళాన్ని సంఘం పెద్దలకు అందజేశారు. మిగిలిన మొత్తాన్ని త్వరలో అందిస్తామని తెలిపారు. సంఘం అధ్యక్షులు జోగు సోమలింగం కురుమ, జోగు సోమేష్ కురుమ, కమిటీ సభ్యులు GNK Construction వారిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతాప్ సింగారం – ఉప్పల్ రోడ్డు మూసివేత

### – వాహనదారులు జాగ్రత్త

**కరుణాకర్ మల్లిగారి,**
**కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ నియోజకవర్గంలో డ్రైనేజ్ మరమ్మతుల కారణంగా ప్రతాప్ సింగారం – ఉప్పల్ రోడ్డును అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. ప్రత్యామ్నాయంగా పర్వతాపూర్ మీదుగా ఉప్పల్ చేరుకోవాలని సూచించినప్పటికీ, కొందరు బైకర్లు మట్టి లోడ్ చేస్తున్న వాహనాల పక్క నుంచి నిర్లక్ష్యంగా వెళ్తున్నారు. దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, బైకర్లు, వారి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.






## రాజన్నను దర్శించుకున్న హాకీ క్రీడాకారిణి

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామిని సోమవారం నిజామాబాద్ జిల్లాకు చెందిన అంతర్జాతీయ హాకీ క్రీడాకారిణి యెండల సౌందర్య దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఆమెకు ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 10 సంవత్సరాల తర్వాత గర్భగుడిలో స్వామివారిని దర్శించుకుని పూజలు చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం ఇండియన్ రైల్వేలో ఉద్యోగం చేస్తున్నట్లు తెలిపారు.